


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 108 | గురువారం 22 - 5 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 108 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 22 THURSDAY MAY 2025 PAGES : 8 Rs :2-00

## కార్యకర్తల బాధ్యత తీసుకుంటా.. ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటా: లోకేశ్



అమరావతి: వైకాపా హయాంలో హత్యకు గురైన రొంపిచర్ల మండల తెదేపా అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని లోకేశ్ భరోసా ఇచ్చారు.కార్యకర్తల బాధ్యత తీసుకుంటూ, పార్టీ కోసం కష్టపడిన వారి ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. హత్య ఘటన పూర్వాపరాలు, వెన్నా నాగేంద్రమ్మ ఆరోగ్య పరిస్థితిపై లోకేశ్ వాకబు చేశారు.హత్యకేసులో నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని, కేసు పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు కోరారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఉపాధి హామీ, గృహనిర్మాణం బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పాటు, తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. ఆర్థికంగా ఆదుకుంటానని, నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ ధైర్యం చెప్పారు. ఇకపై కార్యకర్తలను నేరుగా కలుసుకోవాలని నిర్ణయించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు.. 27 మంది మావోయిస్టుల మృతి

చర్ల: ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. నారాయణపూర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 27 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు సమాచారం.మరి కొంత మందికి గాయాలైనట్లు తెలుస్తోంది. మాధ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో బీజాపూర్, నారాయణపూర్, దంతెవాడ డీఆర్జీ బలగాలు పాల్గొన్నాయి. బుధవారం ఉదయం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి.



**మృతుల్లో మావోయిస్టు అగ్రనేత!**

అబుజ్మడ్‌లోని బటైల్ అడవుల్లో ఈ ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. అక్కడ మావోయిస్టు అగ్ర నాయకుల బృందం ఉన్నట్లు సమాచారం. మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఈ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినట్లు సమాచారం. అతడిపై రూ.కోటిన్నర రివార్డు ఉందని పోలీసులు పేర్కొంటున్నారు. బస్తర్‌లోని నాలు జిల్లాల నుంచి ఉమ్మడి భద్రతా దళాలు ఈ ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నాయి. అబుజ్మడ్ ఎన్‌కౌంటర్‌ను నారాయణపూర్ ఎస్పీ ప్రభాత్ కుమార్ ధ్రువీకరించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**గెరిల్లా యుద్ధ వ్యూహాలు రచించడంలో దిట్ట..**

2018లో గణపతి రాజీనామాతో మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంబాల కేశవరావు బాధ్యతలు నిర్వహించారు. అతడి స్వస్థలం శ్రీకాకుళం జిల్లా జయ్యన్నపేట. తూర్పుగోదావరి, విశాఖలో మావోయిస్టు పార్టీలో పనిచేశారు. పీపుల్స్‌వార్ వ్యవస్థాపకుల్లో నంబాల ఒకరు. వరంగల్ ఆర్ఈసీలో ఇంజినీరింగ్ చదివాడు. ఎంటెక్ చదువుతూ పీపుల్స్‌వార్ సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడయ్యాడు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధిపతిగా కూడా పనిచేశాడు. గెరిల్లా యుద్ధ వ్యూహాలు రచిం చడంలో అతడు దిట్ట. ఐఈడీల వినియోగంలో నిపుణుడు. 1970 నుంచి మావోయిస్టు కార్యకలాపాల్లో నంబాల చురుకుగా ఉన్నాడు. 2010లో ఛత్తీస్‌గఢ్‌లో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల మృతి ఘటనకు ఇతడు సూత్రధారి. నంబాల ఉన్నారన్న సమాచారంతోనే మాధ్ ప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. ఘటనా ప్రాంతంలో మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్కడ పెద్ద ఎత్తున ఆయాధాలు ఉన్నట్లు గుర్తించారు.

**పోలీసు సహాయకుడు మృతి..**


ఈ ఎదురు కాల్పుల్లో పోలీసు సహాయకుడు ఒకరు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన జవానుకు ప్రాణాపాయం లేదని ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి వెల్లడించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇటీవల ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కరేగుట్ట పర్వతాల్లో 24 రోజులపాటు జరిగిన ఆపరేషన్‌లో భద్రతా బలగాలు 31 మంది మావోయిస్టులను హతమార్చిన విషయం తెలిసిందే వీరిలో 16 మంది మహిళలు ఉన్నారు.

## సెలవుల్లో పనిచేయడానికి లాయర్లు ఇష్టపడటం లేదు



దిల్లీ: కోర్టుల్లో కేసులు పేరుకు పోతున్న అంశంపై భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.లాయర్లు సెలవు దినాల్లో పని చేయడానికి ఇష్టపడటం లేదన్నారు. వేసవి సెలవుల అనంతరం తన కేసును విచారించాలని ఓ న్యాయవాది కోరారు. సీజేఐ జస్టిస్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనానికి ఆ అభ్యర్థన ఆగ్రహం తెప్పించింది. "న్యాయమూర్తులు సెలవుల్లో పనిచేస్తున్నారు. అయినా సరే పెండింగ్ కేసుల విషయంలో మమ్మల్ని నిందిస్తున్నారు. కానీ, సెలవుల్లో పనిచేయడానికి ఇష్టపడనిది న్యాయవాదులే" అని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో పనిచేసే ధర్మాసనాలకు సంబంధించి ఇటీవల సుప్రీంకోర్టు నోటిఫికేషన్ కూడా ఇచ్చింది.భారత 52వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ గతవారం బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. 2019 మే 24న ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఆరేళ్లలో సుమారు 700 ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. 370 అధికరణం రద్దు, ఎన్నికల బాండ్ల రద్దు, పెద్దనోట్ల రద్దు, ఎస్సీల వర్గీకరణ వంటి అనేక సంచలనాత్మక కేసులలో తీర్పులు వెలువరించారు. సీజేఐగా ఆయన ఈ ఏడాది నవంబరు 23 వరకు కొనసాగుతారు.

## ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్పవరం యోగా: సీఎం చంద్రబాబు



అమరావతి: ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న గొప్ప వరం యోగా అని, యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతారని చెప్పారు. నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తామన్నారు. జూన్ 21న ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ 5 లక్షలమందితో కార్యక్రమం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా యోగాంధ్ర వెబ్ సైట్ ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

**యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఘనతే మోదీదే**

యోగా అనేది మన దేశానికి వారసత్వంగా వస్తోంది. భారతీయ జీవన విధానంలో ఒక భాగం. దీనికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చింది ప్రధాని మోదీయే. ఒకప్పుడు ప్రపంచంలో ఎక్కడెక్కడి నుంచో వచ్చి మన దేశంలో చదువుకునేవారు. రానురాను విదేశీ దాడులతో అంతా కనుమరుగైంది. మళ్లీ ఇప్పుడు యోగా విలువ ప్రపంచానికి తెలిసేలా ప్రధాని మోదీ చేశారు. 2014 డిసెంబర్ లో యునైటెడ్ నేషనన్ జనరల్ అసెంబ్లీ ఆమోదించి ప్రపంచమంతా యోగా దినోత్సవం జరపాలని నిర్ణయించింది. యోగా అనేది ఒక ప్రాంతానికో, ఒక మతానికో సంబంధించినది కాదు. మనిషి జీవితంలో మెరుగైన జీవన ప్రమాణాలకు నాంది యోగా. నేటి ఆధునిక యుగంలో అందరూ పరుగులు పెడుతున్నారు. టెక్నాలజీతో ఒత్తిడికి గురవుతున్నారు. ప్రతి దానికీ టెన్షన్ పడుతున్నారు. లైఫ్ మెకానికల్ గా మారుతోంది. వీటన్నంటిని నుంచి ఉపశమనం రావాలంటే యోగా ఒక్కటే మార్గం.

**ఏపీ చరిత్రలో నూతన అధ్యయనం**

రికార్డు సృష్టించేలా నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తాం. ఫోటోల కోసమో, ఈవెంట్ల కోసమే చేసే కార్యక్రమం కాదు. నెల మొత్తం పలు కార్యక్రమాలు నిర్వహించి యోగాపై ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని నిర్ణయించాం. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 5 లక్షల మందితో ఉదయం 7 నుంచి 8 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తాం. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్లమందికి తగ్గకుండా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 10 లక్షలమందితో యోగా కోర్సులు చేయించి వారికి సర్టిఫికెట్లు కూడా అందజేయాలని నిర్ణయించాం. సముద్రం పక్కన ఇలాంటి యోగా నిర్వహించడం అరుదైన విషయం. సముద్ర తీరాన, ప్రకృతి ఒడిలో జరిగే ఈ కార్యక్రమం ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

## ఏపీకి కుంకీ ఏనుగులను అప్పగించిన కర్ణాటక ప్రభుత్వం



బెంగళూరు: ఏపీకి ఆరు కుంకీ ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం అప్పగించింది. బెంగళూరులోని విధానసౌధలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.కుంకీ ఏనుగుల అప్పగింత, వాటి సంరక్షణకు సంబంధించిన డాక్యుమెంట్లను పవన్‌కు సిద్ధరామయ్య అందజేశారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, సీఎం సిద్ధరామయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సాయం అడిగినా కర్ణాటక ప్రభుత్వం ముందుకొస్తోందన్నారు. ఏపీ, కర్ణాటక మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని పవన్ ఆకాంక్షించారు. కుంకీ ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీ, కర్ణాటక మధ్య 9 ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు కుంకీ ఏనుగులను రంగంలోకి దించుతారు.

**కుంకీ ఏనుగులు ఏం చేస్తాయ్?**

కుంకీలు పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన ఏనుగులు. ఎక్కడైనా ఏనుగుల గుంపు దాడికి దిగినప్పుడు కుంకీలను రంగంలోకి దింపుతారు. ఏనుగులను తరిమికొట్టడంలో ఇవి కీలక భూమిక పోషిస్తాయి. కొన్నిసార్లు గాయపడిన లేదా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికీ వీటిని ఉపయోగిస్తారు. సాధారణంగా కుంకీ ఏనుగులుగా మగవాటినే ఎంపిక చేసుకుంటారు. ఎందుకంటే ఇవి మాత్రమే ఒంటరిగా సంచరిస్తుంటాయి. వీటిని బంధించి కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారు. తర్వాత ఆపరేషన్ల



కోసం వాడుతుంటారు. ఏనుగుల గుంపును అడవిలోకి తిరిగి పంపించేంత వరకు ఇవి విశ్రమించవు. కొన్నిసార్లు పంట పొలాలపైకి వచ్చిన ఏనుగులతో ఇవి తలపడాల్సి ఉంటుంది కూడా. అందుకే పోరాడడంలోనూ వీటికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు.

## మద్యం కుంభకోణం జరగలేదు: మిథున్ రెడ్డి



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ పాలనపై వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగు తోందని, ప్రజలను భయభ్రాం తులకు గురిచేసి పరిపాలించాలనుకోవడం అవివేకమని ఆయన మండిపడ్డారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగిన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వ తీరును తప్పుబడుతూ మిథున్ రెడ్డి పలు కీలక ఆరోపణలు చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిలిపివేయడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి, ప్రజల దృష్టిని మరల్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇంటింటికీ రేషన్ పంపిణీ చేసే వాహనాలను రద్దు చేయడం సరైన చర్య కాదని హితవు పలికారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎలాంటి మద్యం కుంభకోణం జరగలేదని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కట్టుకథలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, మద్యం కుంభకోణం జరిగిందంటూ దుష్ప్రచారం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న ప్రచారమేనని కొట్టిపారేశారు.అనంతపురం జిల్లాలో గ్రామీణాభివృద్ధికి సేవలందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సంస్థకు అందే విదేశీ నిధులను నిలిపివేయడం దుర్మార్గమైన చర్య అని మిథున్ రెడ్డి అన్నారు. దీనివల్ల ఎంతోమంది పేదలకు అందే సాయం ఆగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు లైనింగ్ పనుల విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆయన సూచించారు. ఈ పనుల విషయంలో తొందరపాటు నిర్ణయాలు తగవని అభిప్రాయపడ్డారు.

## కేంద్రం విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు: షర్మిల

అమరావతి: విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్మికులను తొలగిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. కార్మికులను తొలగిస్తూ, ప్లాంట్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని, దీనిని కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధమని ఆమె స్పష్టం చేశారు. 'ఆంధ్రుల హక్కు - విశాఖ ఉక్కు' నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ మరోసారి బలంగా వినిపిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే స్టీల్ ప్లాంట్ స్థాపించబడిందని, ఆ సమయంలో లాభాల బాటలో నడిచిందని వైఎస్ షర్మిల గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే "కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చిది చేయాలి" అన్న చందంగా ప్లాంట్‌ను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతోందని ఆమె ఆరోపించారు.




ఇందులో భాగంగానే ఉద్యోగాలను తొలగించడం, ప్లాంట్‌కు అవసరమైన ముడి సరుకు అందకుండా చేయడం, సొంత గనులు కేటాయించకుండా అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్‌ను ఉద్ధరించేందుకు రూ.11 వేల కోట్లు ఇచ్చిందన్న ప్రచారం పూర్తిగా అబద్ధమని, ఇచ్చినట్లే ఇచ్చి అందులోంచి రూ.8 వేల కోట్లను బ్యాంకు రుణాల కింద వెనక్కి తీసుకున్నారని ఆమె వివరించారు. మిగిలిన రూ.3 వేల కోట్లు ఇవ్వాలంటే ఏకంగా 5 వేల మంది ఉద్యోగులను తొలగించాలని షరతు పెట్టారని, ఇది ప్లాంట్‌ను అదానీ వంటి వారికి కట్టబెట్టే కుట్రలో భాగమేనని షర్మిల ఆరోపించారు.విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తోందని వైఎస్ షర్మిల మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు ఇది న్యాయంగా ఉందా అని ఆమె ప్రశ్నించారు. "ప్రధాని మోదీకి మీరు ఊడిగం చేస్తున్నారా? కార్మికులను తొలగిస్తుంటే ఎందుకు అడ్డుకోవడం లేదు? మోదీతో లాలూచీ పడ్డారా? లేక ఈ కుట్రలో మీరూ భాగస్వాములా?" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# ప్రభుత్వ కాళీ భూములను గుర్తించండి



రాయల్ జర్నలిజం,బాపట్ల,మే 21 :ఇంటి నివేశన స్థలాల కొరకు ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామని బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.రెవెన్యూ అంశాలపై రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో ఇంటి స్థలాలు కావాలని పేదల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి సమగ్ర నివేదికను ఆన్ లైన్ లో ఉంచాలని కలెక్టర్ కు సూచించారు. బాపట్లలో 50,484 ఫ్లాట్లు ఉండగా, అందులో 24,241 ఫ్లాట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హుల జాబితా పరిశీలించాలన్నారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆర్డీవోలతో వీక్షణ సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడారు. బాపట్ల జిల్లాలో నమోదైన 22%ఖు% కేసుల వివరాలను తెలుసుకుని సంబంధిత దస్త్రాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. ప్రస్తుత 108 కేసులు గుర్తించగా వాటిని పరిశీలించి తక్షణమే పరిష్కరించాలన్నారు. పెండింగ్ కేసులు తక్షణ మే పరిష్కరించాలన్నారు. 25 మండలాలలో రెవిన్యూ రికార్డ్ రూములు లేకపోతే తక్షణమే ప్రతిపాదనను పంపాలని ఆదేశించారు. ఇంటి స్థలం కావాలని వచ్చిన దరఖాస్తులు, అర్హులు, అనర్హులు, ప్రభుత్వ కాళీ భూములను గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. మందస్తుగా ప్రభుత్వ ఖాళీ భూములను గుర్తించే ప్రక్రియకు ప్రాధా న్యతనివ్వాలన్నారు. కాళీ ఫ్లాట్లపై క్షేత్రస్థాయి పరిశీలించిన తదుపరి నివేదికలో పొందు పరచాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, సర్వే ల్యాండ్స్ ఏడి కనకరాజు, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డిఓలు గ్లోరియా, చంద్రశేఖర్ రామలక్ష్మి, కలెక్టరేట్ ఏవో సీతారత్నం, తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

- సమర్థ నాయకత్వానికి నిదర్శనం చంద్రబాబు : ప్రపంచం నివ్వెర పోయేలా అద్భుత రాజధాని
- ప్రజల నమ్మకాన్ని నిజం చేసి చూపుతా : జగన్ అసమర్ధ పాలనతో రాష్ట్రానికి అరిష్టం
- రాష్ట్ర పూర్వ వైభవానికి చంద్రబాబు కృషి : తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం బలగం
- యువనేత లోకేష్ సారధ్యంలో కార్యకర్తల సంక్షేమం: బాపట్ల పార్లమెంట్ మహానాడులో ఎమ్మెల్యే ఏలూరి



రాయల్ జర్నలిజం,బాపట్ల,మే 21 : అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రైతులు ఎవరు అధైర్య పడవద్దని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటు అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు అధ్యక్షతన పార్లమెంట్ మహానాడు కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఓ ప్రభంజనమని ఎన్ని కష్టాలు ఎదురైనా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ప్రజల కోసం ప్రజల పక్షాన తెలుగుదేశం నిలిచిందన్నారు. జగన్మోహన్ రెడ్డి అసమర్ధ అరాచక పాలనకు ఎదురొడ్డి నిలిచి రాష్ట్రాన్ని కాపాడుకున్నామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. సమర్థవంతమైన ముందుచూపు అపార అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై నమ్మకం విశ్వాసంతో ప్రజలు అఖండ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. గత ఐదేళ్లు ఆర్థిక ఉగ్రవాది జగన్మోహన్ రెడ్డి అక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. వైసిపి ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు దాడులు దౌర్జన్యాలు వేధింపులకు బలయ్యారని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. మచ్చలేని స్వచ్ఛమైన నాయకుడు చంద్రబాబు పాలన కోసం ప్రజలంతా ఎదురు చూశారని ప్రజలు కలలను సహకారం చేసేందుకు సీఎం చంద్రబాబు అవిశ్రాంతంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర పునర్నిర్మాణానికి చంద్రబాబు కంకణం కట్టుకున్నారని వివరించారు. రాష్ట్రానికి మంచి చేయాలనే తపన భావితరాలకు భవిష్యత్తు ఇవ్వాలని ఆలోచన కలిగిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని పేర్కొన్నారు. ప్రపంచం నిద్రపోయేలా అద్భుత రాజధాని నిర్మాణానికి పున ప్రారంభం చేశారని, దేశంలో ఎక్కడా లేని విధంగా అమరావతి అన్ని రంగాలలో పరుగులు తీస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు పోలవరం పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అడుగులు వేస్తున్నారన్నారు. రైతన్న శ్రేయస్సు కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని సైతం త్వరలో



ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. జగన్మోహన్ రెడ్డి అసమర్ధ పాలనతో రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ....అదే వేగంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు నిద్రాహారాలు మాని రాష్ట్ర సమగ్రాభివృద్ధికి శ్రమిస్తున్నారని వివరించారు. బాపట్ల పార్లమెంట్ వ్యాప్తంగా ప్రజలంతా వ్యవసాయంపై జీవనం సాగిస్తున్నారన్నారు. రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అన్నదాతలకు గత ప్రభుత్వంలో కష్టాలు చావి చూశారని, గత ఐదేళ్లలో ఏనాడు నీటి విడుదలకు షెడ్యూల్ విడుదల చేసిన దాఖలు లేవన్నారు. రైతు సమస్యలు తెలుసుకునేందుకు కాలువపై తిరిగిన మంత్రి ఎమ్మెల్యే లేరని గుర్తు చేశారు. కాలువలు ఆధునికరణ, లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తులు రైతాంగానికి కావలసిన అన్ని వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులుకు అవసరమైన వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రతినిత్యం పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి వ్యవసాయ మంత్రి ప్రిన్సిపుల్ సెక్రెటరీ కమిషనర్ సైతం కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతూ మానిటరింగ్ చేస్తున్నట్లు వెల్లడించారు. నల్లబర్లీ పొగాకు సాగు దిగుబడి సమగ్ర సమాచారంతో ప్రభుత్వానికి నివేదిక అందించినట్లు వెల్లడించారు. రైతులందరికీ న్యాయం చేసేలా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. జిల్లాకు చెందిన మంత్రులు కమిటీలు ఉన్నారని రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి మహానాడులో ప్రత్యేక తీర్మానాలు చేయనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం బలగం అన్నారు. కార్యకర్తల సంక్షేమానికి యువనేత నారా లోకేష్ విశేష కృషి చేస్తున్నారని వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యకర్తల సంక్షేమం కోసం నిధిని ఏర్పాటు చేసి కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీ దేనన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్యకర్తల అభ్యున్నతికి ప్రజాసంక్షేమానికి పనిచేస్తామని పేర్కొన్నారు.



# ప్రధాన రహదారులు వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ



రాయల్ జర్నలిజం,బాపట్ల,మే 21 : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బాపట్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ సిపిఐ నాయకులతో కలిసి బాపట్ల పట్టణంలోని ప్రధాన రహదారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం లోని జమ్ములపాలెం ఫ్లైఓవర్ దగ్గర ఉన్న అంబేద్కర్ బొమ్మ వద్ద, గడియార స్తంభం దగ్గర, పాత బస్టాండ్ వద్ద, ఉప్పరపా లెం గేటు వద్ద, కొత్త బస్టాండ్ వద్ద ప్రధాన రహదారులు గుంతల మయమైనదని, మర మ్మత్తులు వెంటనే పూర్తి చేయా లని సంబ ంధిత అధికారులు వెంటనే మరమ్మత్తులు చేపటా ్టలని తన్నీరు సింగరకొండ అ ధికా రులను, ప్రజా ప్రతిని ధులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బాపట్ల పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, సిపిఐ నాయకులు కంచర్ల యేసు రత్నం మురళి, మామిడి బత్తుల వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తుడా చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన దగ్గుమళ్ళ



చిత్తూరు,మే 21: తుడా చైర్మన్ గా నియమితులైన డాలర్ దివాకర్ రెడ్డికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు శుభాకాంక్షలు తెలియజేశారు.చంద్రగిరి నియోజకవర్గం, పెరుమాళ్ళపల్లెకు చెందిన డాలర్ దివాకర్ రెడ్డిని తుడా చైర్మన్ గా నియమిస్తూ... ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో బుధవారం తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన డాలర్ దివాకర్ రెడ్డిని..,, ఆయన సొంతూరు పెరుమాళ్ళ పల్లెల్లోని డాలర్ నివాసంలో పుష్పగుచ్ఛాలందించి.., అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.

# మహానాడును జయప్రదం చేయాలని తెలుగు తమ్ముళ్లుకు పిలుపునిచ్చిన దగ్గుమళ్ళ



చిత్తూరు,:ఈ నెల 22న చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి పార్లమెంట్ జిల్లా స్థాయి మహానాడు సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి.., బుధవారం చిత్తూరు జిల్లా టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సి.ఆర్ రాజన్, టీడీపీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లో లీడర్, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు,మాజీ ఎమ్మెల్సీ దొరబాబు..,,చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత.., జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చిట్టి బాబు నాయుడు,పార్టీ కార్యాలయం కార్యదర్శి మోహన్ రాజ్.., పార్టీ సీనియర్ నేతలు చంద్ర ప్రకాష్ తదితరులు సమావేశమై.. మహానాడు నిర్వహణ పై చర్చించారు. అదే సమయంలో కడప వేదికగా జరుగనున్న మహానాడు మహాసభలను విజయవంతం చేసే అంశాల పై సుదీర్ఘంగా సమీక్షించారు.చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగే మహానాడులో తీసుకున్న నిర్ణయాలు..తీర్మానాలను తెలుగుదేశం పార్టీ అధిష్టా నానికి నివేదించే విషయాన్ని కూడా ఈ సందర్భంగా చర్చించుకున్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యవ ంత్యంగా పనిచేసి చిత్తూరు టిడిపి కార్యాలయంలో తలపె ట్టిన పార్లమెంటు స్థాయి మహానాడు సన్నాహక సమావే శాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఇదే స్ఫూ ర్తితో కడపలో జరిగే మహానాడును కూడా విజయవంతం చేయడంలో చిత్తూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక భూమిక పోషించాలని నిర్ణయించారు.

# మడ మొక్కలకు ఆటంకం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి



రాయల్ జర్నలిజం,బాపట్ల,మే 21 : బాపట్ల సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులలో మడ మొక్కలకు ఎటువంటి ఆటంకం కలగకుండా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచిం చారు. మంగళ వారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. సూర్యలంక బీచ్ ని సర్వాంగ సుందరంగా తయారు చేయుటలో అధికారులకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పలుసూచనలు చేశారు. స్వదేశీ దర్శన్ 2.0 పథకం కింద బీచ్ అభివృద్ధికి భారత ప్రభుత్వం 97.52 కోట్లు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. బీచ్ అభివృద్ధికి టూరిజం కార్పొరేషన్ కు 25 ఎకరాల స్థలాన్ని కేటాయించడమైనదని ఆయన అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బీచ్ లో చేపట్టే అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులను ఆరా తీశారు. అధికారులు బీచ్ లో చేపట్టే వివిధ పనులను జిల్లా కలెక్టర్ కు వివరించారు. బీచ్ అభివృద్ధిలో మడ మొక్కలకు ఎటువంటి ఆటంకం కలగకుండా పనులు చేపట్టాలని ఆయన అన్నారు. మడ అడవులు ఎక్కడ ఎక్కువగా ఉండవని ఆయన అన్నారు.మడ మొక్కల జాతి అణగారి పోతుందని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన అన్నారు. ఈ మడ మొక్కలు సూర్యలంక బీచ్ నుండి నిజాంపట్నం వరకు విస్తరించి ఉన్నాయని ఆయన తెలిపారు. మడ అడవులను సందర్శించుట టూరిజం యొక్క ప్రత్యేకత అని ఆయన అన్నారు. మీరు ఏర్పాటు చేసిన జట్టిలో వెళ్తూ వారు ఆ మడ మొక్కలని తిలకిస్తారని, వాటి వలన పచ్చదనం ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. కాలువకు ఇరు ప్రక్కల మడ మొక్కల అభివృద్ధిలో అటవీశాఖ సహకారంతో జిల్లా కలెక్టర్ సూచనలతో పని చేయాలన్నారు. ఆ మడ అడవిలో గిరిజనులు చేపల వేట చేస్తారని ఆయన అన్నారు. బీచ్ అభివృద్ధిలో మడ మొక్కలను తొలగించేట టువంటి ఏ పనినైనా ఆపివేయాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ డి.ఈ శ్రీనివాస్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయం సాధించగలిగాను

- ఎమ్మెల్యేగా గర్వపడుతున్నాను
- నా ప్రతిపాదనను యువ మంత్రి లోకేష్ ముందుకు తీసుకు వెళ్లారు
- మంత్రిమండలి ఆమోదం తెలిపింది
- ఇది కూటమి ప్రభుత్వ విజయం
- మంత్రి లోకేష్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ధన్యవాదాలు
- మీడియాతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరంరాయల్ జర్నలిజం: చారిత్రక, సాంస్కృతిక, కళా రాజధాని రాజమండ్రికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సాధించగలిగానని సిటీ ఎమ్మెల్యేగా దీనికి గర్వపడుతున్నానని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. రాజమండ్రి కేంద్రంగా తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలియచేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇది కూటమి ప్రభుత్వ విజయమని అన్నారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో పదేళ్ళపాటు హైదరాబాద్ లో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఇకపై రాజమండ్రి కేంద్రంగా ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తూ తాను 2024 ఆగస్టు 5న ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రతిపాదన పంపించానని, దీనిపై పూర్తి వివరాలు పంపించాలని ఆయన సూచించడంతో 2024 సెప్టెంబర్ 17వ తేదీన అన్ని వివరాలు అందచేసినట్లు తెలిపారు. ఆనాడు లోకేష్ తాత దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఈ విశ్వవిద్యాలయం స్థాపిస్తే నేడు ఆయన మనవడు లోకేష్ దీనికి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేశారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలు దృష్టిలో ఉంచుకుని మన తెలుగు వారసత్వం, చరిత్ర ప్రతిబింబించేలా రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించాలని కోరినట్లు ఆయన చెప్పారు. దీంతోపాటు బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ, ఆంధ్ర మహిళా సంస్కృత కళాశాల ఏర్పాటు కావాలని కోరామని ఆయన చెప్పారు. దీనివల్ల బిఎ తెలుగు అభ్యర్థులకు ప్రాధాన్యం ఇచ్చినట్లవుతుందని సదనం కళాశాల పరిశీలనకు వెళ్ళిన సమయంలో కొందరు విద్యార్థులు చెప్పారని, దాన్ని దృష్టిలో ఉంచుకుని ఇవి కూడా ఏర్పాటు చేయాలని కోరానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. రాజ రాజనరేంద్రుడు పరిపాలించిన రాజమహేంద్రికి పూర్వవైభవం తెచ్చేందుకు తెలుగు విశ్వవిద్యాలయం ఇక్కడకు వచ్చే విధంగా తనవంతు చేసినకృషి ఫలించినందుకు గర్వంగా ఉందని, ఇది కూటమి ప్రభుత్వ విజయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ లో ఉన్న పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయానికి 2024-25 సంవత్సరానికి 1-6-2024 న తెలంగాణ విద్యార్థులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారని, దీంతో యూనివర్సిటీ ఆంధ్ర రీజియన్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ప్రొఫెసర్ వి నిరీక్షణబాబు ఈ విషయం మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి మనం నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని చెప్పారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. దాంతో తాను 2024 ఆగస్టు 5న మంత్రి నారా లోకేష్ కు దీని చరిత్ర వివరిస్తూ ఎన్టీఆర్ స్థాపించిన యూనివర్సిటీని మనవడిగా కొనసాగించాలని అభ్యర్థించినట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని కలిసి వచ్చి ఇప్పుడు తెలుగు విశ్వవిద్యాలయం రాజమండ్రి కేంద్రంగా బొమ్మూరులో ఏర్పాటు కానుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. తెలుగు విశ్వ విద్యాలయం బొమ్మూరు సాహిత్య పీఠానికి 50 ఎకరాల స్థలం ఉండేదని ఇటీవల అందులో 17 ఎకరాలకు పైగా జీపీసీఎల్, నాక్, కలెక్టర్ కార్యాలయం భవనాలకు కేటాయించారని ఆయన తెలిపారు. మిగిలిన ఎకరాల్లో తెలుగు విశ్వవిద్యాలయం 12 విభాగాలు ఏర్పాటు చేయడానికి సహచర ఎమ్మెల్యేలు ఎంపీ, మంత్రి కలిసి చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందించి ఇది ప్రజల విజయమని వ్యాఖ్యానించారని ఎవరి చిత్రపటాలకి పాలాభిషేకం,
పూల మాలలు వేయవద్దని కూడా సూచించారని ఆయన చెప్పారు. తనకు సన్మానం చేసి శాలువాలు కప్పాలని అరిచి గీ పెట్టిన మాజీ ముఖ్యమంత్రి జగన్ కు, యువ మంత్రి నారా లోకేష్ కు ఉన్న తేడా ఇదేనని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. తెలుగు విశ్వ విద్యాలయానికి రాజమండ్రి తోపాటు శ్రీశైలం, కూచిపూడిలో కూడా కేంద్రాలు ఉన్నాయని, వైసీపీ ఐదేళ్ళ పాలనలో రాజమండ్రి క్రైం హబ్ గా మారితే కూటమి అధికారంలోకి రాగానే కల్చరల్ హబ్ గా మార్చుతామని ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు తెలుగు విశ్వ విద్యాలయం సాధించి చూపించారని ఆయన సగర్వంగా చెప్పారు. మీడియా సమావేశంలో కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, వై.శ్రీను, కొయ్యల రమణ, బుడ్డిగ రవి, మరుకుర్తి రవి యాదవ్, మొకమాటి సత్యనారాయణ, అడబాల రామకృష్ణారావు పాల్గొన్నారు.

**ప్రొఫెసర్ నిరీక్షణ బాబు కృతజ్ఞతలు :**

హైదరాబాద్ నుంచి తెలుగు సాంస్కృతిక సాహిత్య రాజధాని రాజమండ్రికి తెలుగు విశ్వ విద్యాలయం తరలి వచ్చేందుకు రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కు కృషి చాలా ఉందని యూనివర్సిటీ ఆంధ్ర రీజియన్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ప్రొఫెసర్ నిరీక్షణ బాబు తెలిపారు. ఆయన చేసిన ప్రతిపాదనపై స్పందించి రాజమండ్రిలో తెలుగు విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ మంత్రి నారా లోకేష్ కు యూనివర్సిటీ ఆంధ్ర రీజియన్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ప్రొఫెసర్ నిరీక్షణ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి



మండపేట( రాయల్ జర్నలిజం) దేశం లో ఐ టి రంగం అభివృద్ధి ఘనత దివంగత రాజీవ్ గాంధీ దే నని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాడిసెట్టి సత్యనారాయణ పేర్కొన్నారు.భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు ఆదేశాలతో ఏడిద లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాడిసెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఈ దేశ అభివృద్ధి కోసం పాటు పడిన గొప్ప నేత అని కొనియాడారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు జనాభా ప్రాతిపదికన నిదులు కేటాయించిన నేత గా పేర్కొన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ని ప్రవేశపెట్టిన గొప్పనేత అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ%శీ% ద్రోతుల రామ చంద్రరావు, ముగ్గుళ్ల శ్రీను, పర్వతిన వీర వెంకట సత్యనారాయణ, మేకా జగద్గురు, జొన్నడ ప్రసాద్, కుచ్చు బాబీ, మగ్గం జాకబ్ రాజబాబు, వల్లభదాసు చిన్న, మేక జగద్గురు,బండారు వెంకన్న, వాసిరెడ్డి బాబూరావు, ముత్యాల కృష్ణ,కొండ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ గా శ్రీకాంత్ రెడ్డి



(పెద్దాపురంరాయల్ జర్నలిజం)పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ గా కె శ్రీకాంత్ రెడ్డి బుధవారం బాధ్యతలుస్వీకరించారు. ఇప్పటివ రకు కమిషనర్ గా పనిచేసిన పద్మావతి బదిలీపై ఒంగోలు వెళ్లగా ఆమె స్థానంలోఇప్పటివరకు కాకినాడ కార్పొరేషన్ లో సెక్రటరీగా పనిచేస్తున్న శ్రీకాంత్ రెడ్డి పెద్దాపురం మున్సిపల్కమిషనర్ గా నియమితులయ్యారు. దానితో బుధవారం ఉదయం ఆయన మున్సి పల్ కార్యాలయంలోబాధ్యతలు చేపట్టారు. కార్యాలయానికి విచ్చేసిన నూతన కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి కి కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలిచారు. అనంతరం కమిషనర్ సిబ్బందితో సమావేశమై స్థానిక ప్రజా సమస్యలు,సిబ్బంది విధి విధానాలు, పట్టణ ప్రాధాన్యత పై అడిగి తెలుసుకున్నారు. పెద్దాపురం పట్టణ అభివృద్ధికి,ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. త్రాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, పన్నుల వసూలు తదితర విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడుపనున్నట్టు,వచ్చే నెలలో మరిడమ్మ జాతర సందర్భంగా భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఆప్రాంతం అంతా పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం చేయిస్తానని, కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి చెప్పారు.

# హనుమాన్ శోభయాత్ర బైక్ ర్యాలీ జయప్రదం చేయండి



**కైకలూరు** : జై హనుమాన్ ధర్మ రక్షణా కమిటీ మరియు విశ్వహిందూ పరిషత్ కైకలూరు వారి ఆధ్వర్యంలో మీడియా సమావేశం బుధవారం నిర్వహించినారు. ఈ సందర్భంగా శ్రీ హనుమాన్ శోభాయాత్ర భక్తి పూర్వక బైక్ ర్యాలీ 22 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు వింజరం గ్రామం నుండి కైకలూరు మార్కెట్ యార్డ్ ఆంజనేయస్వామి గుడి మీదుగా ఆటపాక ఆంజనేయస్వామి గుడి వరకు జరుగుతుందని ఈ హనుమాన్ శోభాయాత్రలో యావన్మంది భక్తులు హిందువులు హిందూ బంధువులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బూరూబోయిన శ్రీనివాసరావు మరియు కమిటీ సభ్యులు కడిమి శివ బాబు,చింతల బాబూరావు,బొక్క వెంకట్రావు,కందుబోతు నాగరాజు,రుద్రరాజు, వెంకట సత్యనారాయణ రాజు, దాసరి శ్రీను, చొప్పల రాము, తదితరులు పాల్గొన్నారు.

# మోరంపూడి ఫ్లైఓవర్‌కి లైట్లు, సర్వీసు రోడ్లు లేనట్లేనా ?

- అటూ ఇటూ ఫ్లెక్సీలు పెట్టడానికి ఉన్న శ్రద్ధ వీటిపై ఎందుకు లేదు
- కూటమి ప్రభుత్వం చేయకపోతే మేమే చందాలు వేసుకుని చేయడానికి సిద్ధం
- నేషనల్ హైవే అథారిటీ అధికారులకు మాజీ ఎంపీ భరత్ వినతి



రాజమహేంద్రవరం రాయల్ జర్నలిజం: కూటమి ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సర కాలం అవుతున్నా ఇంతవరకు మోరంపూడి ఫ్లైఓవర్ పై ఒక్క లైటు కూడా వేయించలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ విమర్శించారు. ఎంతో కష్టపడి తమ హయాంలో మోరంపూడి ఫ్లైఓవర్ నిర్మించామని ఆయన గుర్తుచేసారు. దివాన్ చెరువులోని నేషనల్ హైవే పిడి ఆఫీస్ లో నేషనల్ హైవే అథారిటీస్ డీజీఎం సురేంద్ర నాథ్ ను బుధవారం ఉదయం భరత్ కలసి వినతిపత్రం అందజేసారు. ఫ్లై ఓవర్ పై లైటింగ్ లేకపోవటం వల్ల యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, ఫ్లైఓవర్ కు సర్వీస్ రోడ్లు వేయకపోవడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. తక్షణం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని భరత్ కోరారు. అనంతరం భరత్ మీడియాతో మాట్లాడుతూ, మోరంపూడి ఫ్లైఓవర్ పై ఒక్క లైటు కూడా వేయించకపోవడం దారుణమన్నారు. చీకటి పడితే ఎంతో దారుణంగా పరిస్థితి ఉంటోందన్నారు. ఇక సర్వీసు రోడ్లు చూస్తే మోకాల్లోతు వరకు గోతులు పడిపోయి ఉన్నాయని, ఆ గోతులలో ఒక లారీ పడిందంటే చక్రాలు విరిగిపోతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. మోరంపూడి ఫ్లైఓవర్ దగ్గర లైట్లు, సర్వీసు రోడ్ల గురించి నేరుగా ఫ్లైఓవర్ దగ్గర ఆందోళన చేసినా ఫలితం లేకపోవడంతో నేషనల్ హైవే పిడి ని కల్సి వివరించాలని ఇక్కడకు వచ్చామని భరత్ తెలిపారు. కాంట్రాక్టర్ సమస్య ఉందని, వారం రోజుల్లో చేస్తామని అధికారులు చెప్పారని అయితే కాంట్రాక్టర్ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తీసుకుని తక్షణం ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి చర్యలు తీసుకోవాలని స్పష్టంగా కోరామని భరత్ చెప్పారు.మొన్న చీకట్లో గేదెలను వాహనాలు ఢీకొన్నాయని భరత్ ప్రస్తావించారు. అదే కింద పడితే కింద ఉండే జనావాసానికి ప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటని భరత్ ప్రశ్నించారు. నిత్యం రద్దీగా ఉండే జంక్షన్ దగ్గర ఇంత దారుణంగా నిర్లక్ష్యం వహించడం ఏమిటని అయన నిలదీశారు. నెలో రెండు నెలలో అయితే ఏదో సాకులు చెప్పవచ్చుని, ఏడాది అవుతున్నా ఇక్కడ పరిస్థితి మారకపోతే రాజకీయ నాయకులు ఉండి లాభం ఏమిటని ఆయన ప్రశ్నించారు. 'మా హయంలో కట్టిన ఫ్లైఓవర్ ప్రారంభించుకోడానికి శ్రద్ధ ఉంది. అటూ ఇటూ ఫ్లెక్సీలు పెట్టుకోడానికి శ్రద్ధ ఉంది. మరి ఇక్కడ ఒక్క లైటు వేయించలేరా. ఒక శాతం శ్రద్ధ లేదా'అని భరత్ ప్రశ్నించారు. నా ఆస్తి అమ్మైనా సరే ఫ్లైఓవర్ పూర్తిచేస్తామని మాట ఇచ్చి పూర్తిచేశామని భరత్ గుర్తుచేశారు. లైటు వేస్తె నాకు పేరు వస్తుందని బాధ పడుతున్నారా అని అన్నారు. ఒకవేళ మీరు చేయించాలేలేకపోతె మావాళ్లంతా డబ్బులు వేసుకుని చేయిస్తామని భరత్ అన్నారు. ఇక మేము గతంలో లాలాచెరువు, బొమ్మూరు, ఐటిసి జంక్షన్, వేమగిరి జంక్షన్ లలో ఫ్లైఓవర్ కోసం ప్రతిపాదనలు పంపించి 395కోట్లకు అనుమతి కూడా తెచ్చామని భరత్ చెప్పారు. ఇప్పుడు బొమ్మూరు జంక్షన్ ని తీసేసినట్లు తెలుస్తోందని అందుచేత బొమ్మూరు ను కలపాలని , అలాగే ఏవి అప్పారావు రోడ్డు,జె ఎన్ రోడ్డు జంక్షన్లు కూడా భవిష్యత్తులో విపరీతమైన ట్రాఫిక్ తట్టుకోవాల్సి ఉంటుందని, ముఖ్యంగా గోదావరి పుష్కరాలు కూడా వస్తున్నాయని అందుచేత,లాలాచెరువు, ఐటిసి సెంటర్ మధ్య ఈ రెండు జంక్షన్లకు మోరంపూడి ని అనుసంధానం చేస్తూ సింగిల్ ఫ్లైఓవర్ తీసుకురావాలని భరత్ కోరారు. కూటమి ప్రభుత్వం కనుక కేంద్రం నుంచి ఇందుకోసం అనుమతి తీసుకోవడం పెద్ద కష్టం కాదని, అందుచేత సింగిల్ ఫ్లైఓవర్ మీద కూడా దృష్టిపెట్టాలని ఆయన కోరారు. ఇప్పుడు శ్రద్ధ వహించి తీసుకురాకపోతే రేపొద్దున మేము అధికారంలోకి వచ్చాక ఏవి అప్పారావు రోడ్డు,జె ఎన్ రోడ్డు జంక్షన్ల మధ్య సింగిల్ ఫ్లైఓవర్ కోసం ప్రతిపాదన పెట్టినా స్పేస్ సరిపోక ఇబ్బంది వస్తుందని భరత్ విశ్లేషించారు. అందుకే దీన్ని దృష్టిలో పెట్టుకుని సింగిల్ ఫ్లైఓవర్ తేవాలని భరత్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసంశెట్టి గంగాధరరావు, గుత్తుల మురళీధర్, మార్తి లక్ష్మి, దాసీ వెంకట్రావు, మజ్జి అప్పారావు, కడియాల శీను, పీత రామకృష్ణ, సప్పా ఆదినారాయణ, గణేష్, చీర రాజు, బొప్పన సుబ్బారావు, మునీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# మండపేట టిడిపి అధ్యక్షులు గా మత్సా నాగబాబు ఎన్నిక



మండపేట( రాయల్ జర్నలిజం) మండపేట పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన మాత్సా నాగబాబు ఎన్నికయ్యారు. మండపేటటి డిపికార్యాలయంలో జరిగిన టౌన్ తెలుగుదేశం పార్టీ సమావేశం లో టిడిపి పట్టణ అధ్యక్షులుగా మండపేట కు చెందిన మాత్సా నాగ బాబు ఎన్నికయ్యారు. ఈయనను మండపేట ఎమ్మెల్యే ,రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు అభినందించారు.కార్యదర్శి గా బత్తుల గణపతి ని నియమించారు. ఎమ్మెల్యే ను వీరు సత్కరించారు. పార్టీ పటిష్టత కు కృషి చేస్తానని నాగ బాబు అన్నారు. తనకు ఈ పదవి ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే వేగుళ్ళ, మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు వీ సాయి కుమార్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల రాంబాబు, కొవ్వాడ అప్పన్న బాబు, సిద్దిరెడ్డీ రామన్న కాపు, కాసిన కాశీ విశ్వనాథ్, ఆకుల సత్తిబాబు, ఈలీ తాతాజీ, సాధనాల చక్రపాణి, పుత్సకాయలసత్యనారాయణ,మద్దింశెట్టి శ్రీను, మద్దాల శ్రీనివాస్, శెట్టి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.కాపు సామాజిక వర్గానికి చెందిన నాగ బాబు ఎంపిక పై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# దద్దరిల్లిన దండకారణ్యం.. 28 మంది మావోయిస్టుల మృతి..



అమరావతి : ఆపరేషన్ కగార్ దూకుడు పెరిగింది. దట్టమైన అడువుల్లో తుపాకులు గర్జిస్తున్నాయి. మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ పడుతోంది. భద్రతాబలగాలు వారిని రౌండప్ చేస్తూ హతమారుస్తున్నాయి. తాజాగా.. చత్తీస్‌గఢ్ నారాయణపూర్ జిల్లా అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బుధవారం పోలీసులకు, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయి.. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పేర్కొంటున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక జవాన్ మృతి చెందగా.. ఇద్దరికి గాయాలయ్యాయి. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మూడు జిల్లాల భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి.. ఉదయం నుంచి %ణ=+% జవాన్లకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు ప్రధాన కార్యదర్శి, అగ్ర నేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మృతి చెందినట్లు సమాచారం.. అంతేకాకుండా పలువురు కీలక నేతలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు .. వరంగల్ ఆర్‌ఈసీలో చదివారు. గంగన్న పేరుతో ఏవోబీలో కేశవరావు కీలక పాత్ర పోషించారు. పార్టీ కేంద్ర కమిటీ సెక్రెటరీ ఎన్కౌంటర్‌లో మృతి చెందడం.. మావోయిస్ట్ పార్టీ చరిత్రలోనే అతి భారీ నష్టంగా పేర్కొంటున్నారు.

# అయ్యో ఎంత పనిచేశావమ్మా..?



హైదరాబాద్ : అభం శుభం తెలియని రెండున్నరేళ్ల కుమారుడితో బిల్డింగ్ పైనుండి దూకింది ఓ తల్లి. బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్లిన సదరు మహిళకు చెందిన ఏడు తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఎంత వెతికినా లక్షల విలువైన బంగారు ఆభరణాలు దొరక్కపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై మంగళవారం (మే 20) రాత్రి ఈ దారుణ నిర్ణయం తీసుకుంది. ఈ షాకింగ్ ఘటన హైదరాబాద్‌లోని చింతల్‌కుంటలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. హైదరాబాద్‌లోని వనస్థలిపురం చింతల్‌కుంటకు చెందిన సుధేష్ణ (28)కు నాలుగేళ్ల కిందట అమ్మదయ కాలనీకి చెందిన నోముల ఆశీష్ కుమార్‌తో వివాహం జరిగింది. వీరు ఆగమయ్య నగర్ కాలనీలో అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. వీరికి రెండున్నరేళ్ల కుమారుడు ఆరుష్ కుమార్ సంతానం. అయితే మే 16న సుధేష్ణ నాచారంలో బంధువుల ఇంటికి ఓ శుభకార్యానికి హాజరైంది. ఈ సమయంలో సుదేష్ణకు చెందిన ఏడు తులాల బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఎంత వెతికినా అవి దొరక్కపోవడంతో సుధేష్ణ తీవ్ర మనస్తాపానికి గురైంది. ఈ క్రమంలో ఆమె మంగళవారం ఆగమయ్య నగర్‌లోని తన ఇంటి మూడో అంతస్తుకు కుమారుడితో పాటు వెళ్లింది. అక్కడి నుంచి కుమారుడిని ఎత్తుకుని కిందకు దూకింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సుదేష్ణ ప్రాణాలతో విలవిల లాడుతుంటే ఇరుగుపొరుగు గమనించి సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కాసేపటికే ఆమె మృతి చెందింది. ఆమె కుమారుడు ఆరుష్ మాత్రం స్వల్పగాయాలతో బయట పడ్డాడు. వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇరుకైన ప్రదేశంలో ఏసీల వినియోగం.. హెవీ లోడ్..! గుల్జార్ హౌస్ ప్రమాదంలో కీలక విషయాలు..

హైదరాబాద్: హైదరాబాద్ ఓల్డ్ సిటీలో అగ్ని ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. మంటల్లో 17 మంది మృతిచెందడం తీవ్రంగా కలిచివేసింది.. ఈ అగ్ని ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసిన అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. అయితే.. హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్ హౌస్ ఘోర అగ్నిప్రమాద ఘటనకు కారణాలపై దర్యాప్తు బృందాలు ఓ నిర్ధారణకు వచ్చాయి. ఇరుకైన ప్రదేశంలో ఏడు ఏసీల నిరంతర వాడకం వల్లనే ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. ఏసీ ఎగ్జాస్ట్ కు సరైన సౌకర్యం లేకపోవడంతో కంప్రెషర్ పేలినట్లు తేల్చారు. ఏసీ కంప్రెషర్ పై హెవీ లోడ్ కారణంగా ప్రమాదం జరిగినట్టు నిర్ధారణకు వచ్చాయి దర్యాప్తు బృందాలు. గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనపై కమిటీకి ఇవాళ తుది నివేదిక ఇవ్వనుంది ఎఫ్ఎస్ఎల్ క్లూస్ టీమ్.. గుల్జార్ హౌస్ ఘోర అగ్నిప్రమాదం వెనుక అసలు కారణాన్ని గుర్తింది క్లూస్‌టీమ్ అనేక విషయాలను రిపోర్ట్‌లో పొందుపరిచింది. ఆదివారం తెల్లవారుజామున గుల్జార్ హౌస్ లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం పాతబస్తీలో పెను విషాదాన్ని నింపింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగాయని ప్రాథమికంగా అంచనా వేసినా.. తాజాగా ప్రమాదానికి గల కారణాన్ని అధికారులు తేల్చారు. ఏసీ కంప్రెషర్ పేలి పోవటం వల్లే మంటలు చెలరేగి, క్షణాల్లోనే వ్యాపించినట్లు వెల్లడించారు. కంప్రెషర్ పక్కనే విద్యుత్ మీటర్లు ఉండటం, చెక్కతో చేసిన మెట్లు కావటం, పార్కింగ్‌లో నిలిపి ఉంచిన వాహనం పెట్రోల్ ట్యాంక్ బ్లాస్ట్.. ఇలా అన్నీ భారీ అగ్నిప్రమాదానికి కారణం అయ్యాయి. జీం2 ఇంట్లో కింది అంతస్తులో ముత్యాల దుకాణం ఉంది. రెండో అంతస్తులో ప్రహ్లాద్ కుటుంబం నివాసం ఉంటుంది. మొత్తం 10 గదులు ఉన్నాయి. 7 గదుల్లో ఏసీలు ఉన్నాయి. ఆ ఇంటికి సరైన వెంటిలేషన్ లేకపోవటంతో ఏసీల వినియోగం పెరిగిందని.. ఎండా కాలంలో ఏసీలను విపరీతంగా వాడటం, కంప్రెషర్లు సైతం ఇరుకు సందులోనే బిగించటంతో వాటిపై ఒత్తిడి పెరిగి కంప్రెషర్ పేలినట్లు అధికారులు వివరించారు.



# పెహల్గాం ఘటన దేశ ప్రజల్లో మార్పు తెచ్చింది.. కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్ : ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడమే నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. పెహల్గాం ఘటన తరువాత దేశ ప్రజల్లో చాలా మార్పు వచ్చిందన్నారు. ఉగ్రవాద నిర్మూలన కోసం జరిగే యుద్ధంలో అవసరమైతే సామాన్య ప్రజలు కూడా పాల్గొనేందుకు సిద్ధమయ్యారన్నారు. పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి అక్కడి ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఘనత భారత సైన్యానిదేనన్నారు. 'ఉగ్రవాద వ్యతిరేక దినం' సందర్భంగా కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఏమన్నారంటే..'ప్రపంచంలో టెర్రరిజాన్ని అణిచివేసే శక్తి సామర్థ్యాలు భారత్ కు ఉన్నాయనే విషయాన్ని ప్రపంచమంతా గుర్తించింది. పెహల్గాం ఘటన అనంతరం భారత సైన్యం టెర్రరిస్టుల స్థావరాలను గుర్తించి ధ్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన మన సైన్యం ధైర్య సాహసాలను చూశాం. పాకిస్తాన్ టెర్రరిస్టులకు అడ్డాగా మారింది. టెర్రరిస్టులను ప్రోత్సహిస్తూ ఆ దేశం ఆర్థిక సాయం చేస్తోంది. నరేంద్రమోదీ ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి ఆ దేశంలోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడం జరిగింది. ముంబయి పేలుళ్లు, లుంబినీ పార్క్, గోకుల్ ఛాట్ పేలుళ్లు, మక్కా మసీదు పేలుళ్ల తరువాత దేశ ప్రజల్లో మార్పులు వచ్చాయి. అవసరమైతే దేశం పక్షాన టెర్రరిజంపై యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉండటం సంతోషకరం'.'పాకిస్తాన్ భారత సరిహద్దు ప్రాంతాల్లో సామాన్య ప్రజలను, వారి ఆవాసాలను టార్గెట్ చేసి ధ్వంసం చేయాలనుకుంది. టెక్నాలజీని ఉపయోగించుకుని వాటిని తిప్పికొట్టిన ఘనత మన సైన్యానిదే. మోదీ నాయకత్వంలో అమిత్ షా సారధ్యంలో టెర్రరిజం ఏ రూపంలో అంతం చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. సామాన్య ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సైన్యానికి మద్దతుగా నిలవడం దేశ భక్తికి నిదర్శనం. చిన్నా పెద్దా ముసలి ముతక తేడా లేకుండా టెర్రరిజం అంతం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా మట్టుపెట్టాల్సిందే. ఇందులో మరో ఆలోచనే లేదు. యాంటీ టెర్రరిజం డే సందర్భంగా జిల్లా క్రికెట్ సంఘం వాళ్లు ముందుకొచ్చి ర్యాలీ నిర్వహించడం సంతోషంగా ఉంది' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.

# కోర్టు సినిమా తరహాలో కడపలో రియల్ సీన్ సంచలనం.. పోలీసుల సమక్షంలోనే..



అమరావతి : కోర్టు సినిమా తరహాలో కడపలో రియల్ సీన్ సంచలనం రేపింది. దళిత యువకుడు విజయ్ ప్రేమపెళ్లి వివాదం కడప పీఎస్ ఎదుట ఉద్రిక్తతకు దారితీసింది. స్థానికంగా ఈ కేసు చర్చనీయాంశమైంది.. పోక్సో కేసులో కుమారుడిని అరెస్టు చేయడంతో తల్లి విషం తాగి ఆత్మహత్యాయత్నం చేయడం హాట్ టాపిక్‌గా మారింది.. కడప శివారు రామారాజుపల్లెకు చెందిన విజయ్ అదే ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల బాలికను ప్రేమించాడు. కుటుంబసభ్యులకు తెలియడంతో విషయం పోలీసుల వరకు వెళ్లింది. రెండు రోజుల కిందట వారు యువకుడిని పిలిపించి మైనర్‌ను వివాహం చేసుకుంటే కేసు నమోదవుతుందని హెచ్చరించి పంపించారు. ఈ నేపథ్యంలో ప్రేమికులిద్దరూ పారిపోయారు. దీంతో యువతి తల్లి తాలూకా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. పోలీసులు గాలించి విజయ్‌ను పట్టుకుని, పోక్సో కేసు నమోదు చేశారు. అనంతరం అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. విజయ్ అరెస్ట్ విషయం తెలుసుకున్న బంధువులు పీఎస్‌కు వచ్చారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విజయ్‌ను అరెస్ట్ చేశారని అతని పేరెంట్స్, బంధువులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. విజయ్ బంధువుల్లో ముగ్గురు పోలీసుల సమక్షంలో సూసైడ్ అటెంప్ట్ చేశారు. వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు పోలీసులు. ఆ క్రమంలోనూ గొడవ జరిగింది. దీంతో స్టేషన్ దగ్గర ఉద్రిక్తత ఏర్పడింది. ఆందోళనకారులు రోడ్డుపై బైఠాయించి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసు వాహనాన్నీ అడ్డుకోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. స్పెషల్‌పార్టీ పోలీసులు రావడంతో పరిస్థితి సద్దుమణిగింది. పోలీసుల తీరుతో రచ్చ రచ్చ చేశారు విజయ్ తరపు భంధువులు.. ఘటనపై వివరణ ఇచ్చిన స్టేషన్ సిఐ నిబంధనల మేరకే.. నడుచుకున్నామన్నారు. తన కుమార్తెను విజయ్ తీసుకెళ్లినట్లు బాలిక తల్లి వచ్చి ఫిర్యాదు చేయడంతో అతనిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండుకు పంపించామని చెప్పారు. తాము నిబంధనల మేరకు వ్యవహరించామని.. యువకుడి బంధువుల ఆరోపణలు నిరాధారమని సీఐ రెడ్డెప్ప చెప్పారు.

# బడి తెరిచిన రోజే పిల్లలకు పుస్తకాలు పంపిణీ.. ఇక బ్యాగ్ తేలికే..!

అమరావతి : వేసవి సెలవులు పూర్తి కావస్తున్నాయి. పిల్లలు బడిబాట పట్టే సమయం ఆసన్నమవుతోంది. జూన్ 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలు, కాలేజీలు తిరిగి తెరచుకోనున్నాయి. పాఠశాలలు పునఃప్రారంభమైన రోజే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు అందించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు చర్యలు చేపట్టింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు పుస్తకాల ముద్రణ, సరఫరాను అధికార యంత్రాంగం వేగవంతం చేసింది. రాష్ట్ర సర్కార్ యేటా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందిస్తోన్న సంగతి తెలిసిందే. పాఠ్యాపుస్తకాలను రెండు సెమిస్టర్లుగా ముద్రిస్తున్నారు. అన్ని పాఠశాలలకు మొదటి సెమిస్టర్‌కుగానూ దాదాపు 1.64 కోట్ల పాఠ్యపుస్తకాలు అవసరం ఉంది. ఇప్పటికే 1.24 కోట్ల పుస్తకాలు ఆయా జిల్లా కేంద్రాలకు చేరాయి. అక్కడి నుంచి మండల కేంద్రాలకు పుస్తకాలను చేరవేసే పనిలో అధికారులు బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ముద్రణ కేంద్రాల నుంచి జిల్లాలకు, అక్కడి నుంచి మండలాలకు పుస్తకాలను చేరవేసే ప్రక్రియ కొనసాగుతోంది.

ఇక బ్యాగ్ తేలికే..

పుస్తకాల సైజు తగ్గించి, పిల్లల బ్యాగు మోత తగ్గించాలన్న



విద్యాశాఖ నిర్ణయం మేరకు ఈ ఏడాది పాఠ్యపుస్తకాల బరువు తగ్గించేందుకు సెమిస్టర్ విధానం తీసుకువచ్చింది. ఇందులో భాగంగా రెండు పుస్తకాలను కలిపి ఒకే పుస్తకంగా ముద్రించారు. ఒకటి, రెండు తరగతులకు మూడు సబ్జెక్టులకు (తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టులు) కలిపి ఒకే పుస్తకంగా ముద్రించారు. ఇలాగే వర్క్‌బుక్‌లన్నింటినీ కలిపి మరోటి తీసుకొచ్చారు. అంటే ఏడాదంతా రెండు పుస్తకాలు మాత్రమే ఉంటాయన్నమాట. ఇక 3, 4, 5 తరగతులకు గణితం, ఈవీఎస్‌ను కలిపి ఒకటి, తెలుగు, ఇంగ్లిష్ కలిపి మరో పుస్తకంగా ముద్రించారు. ఇలానే రెండు చొప్పున వర్క్‌బుక్‌లను కూడా ముద్రించారు. ఈ తరగతులకు నాలుగు పాఠ్యపుస్తకాలే ఉంటాయన్నమాట. 6 నుంచి 9 తరగతుల వరకు తెలుగు, ఆంగ్లం, హిందీ పాఠ్యపుస్తకాలను కలిపి ఒక పుస్తకంగా ముద్రించారు. రెండు సెమిస్టర్లుగా వీటిని ముద్రించారు. 8, 9 తరగతులకు జీవశాస్త్రం, భౌతిక- రసాయన శాస్త్రాలన్నీ ఒకే పుస్తకంగా తీసుకొచ్చారు. ఇక సోషల్ స్టడీస్‌లో భౌగోళిక, చరిత్ర, ఆర్థిక, పౌరశాస్త్రాలు కలిపి ఒకే పుస్తకంగా ముద్రించారు. గణితం మాత్రం ఏ తరగతి ఆ తరగతి పాఠ్యపుస్తకం విడిగా ఉంటుంది. మొత్తంగా మొదటి సెమిస్టర్‌కు 6 నుంచి 9 తరగతులకు 4 పాఠ్యపుస్తకాలు అందిస్తారు. అక్టోబరులో రెండో సెమిస్టర్ పుస్తకాలు అందిస్తారు. అయితే పదో తరగతికి వచ్చేసరికి మాత్రం సెమిస్టర్ విధానం లేకుండా ప్రతి సబ్జెక్టుకు విడిగా పుస్తకాలు ముద్రించారు.

# Self-reliance in natural gas: Clearing hurdles in the way

The share of natural gas in India's energy mix has barely moved, reaching only 6.7 per cent. Achieving a boost will require scaling up indigenous output, lowering import dependence, and establishing a supportive policy and regulatory frameworkDelivering the 75th Independence Day (ID) address on 15th August 2021, Prime Minister Narendra Modi vowed to achieve self-reliance in energy production by boosting the gas-based economy. He wished the share of natural gas (NG) in the total energy mix to go up from subsisting at around 6 per cent to 15 per cent by 2030. He reiterated this at India Energy Week (IEW) held on February 11-14, 2025. Presently, the share is a mere 6.7 per cent. The only way to reach the target is to build indigenous production capabilities to the desired scale.

Where do we stand?

According to the Petroleum Planning and Analysis Cell under the Ministry of Petroleum and Natural Gas (MPNG), during the financial year (FY) 2024-25, India's consumption of NG was 72.293 billion metric standard cubic meters (bmscm) — an increase of 7 per cent over the level during FY 2023-24. However, the import of NG (it is imported in a liquefied form commonly known as LNG) during FY 2024-25 was 36.699 bmscm — an increase of 15.4 per cent.Taken as a proportion of consumption, imports were 50.8 per cent during FY 2024-25 up from 47.1 per cent during FY 2023-24. In contrast, the country's production of NG registered declined by 1 per cent to 36.113 bmscm during FY 2024-25.The State-owned major Oil and Natural Gas Corporation or ONGC produced 18.736 bmscm of NG during FY 2024-25, which was 3 per cent less than 19.316 bmscm during FY 2023-24. The share of production in consumption of NG during FY 2024-25 was 49.2 per cent down from 52.9 per cent during FY 2023-24. The upshot is: that even to comply with the 6 per cent share, India had to import more than 50 per cent of its NG requirement.Increasing the share of NG in the total energy mix to 15 per cent would require its consumption to increase from its current annual of 72.293 bmscm to 161.791 bmscm (72.293x15/6.7). The current consumption includes domestic production of 36.113 bmscm. If domestic production stagnates at the current level (in sync with the trend of the last few years) then, to achieve the 15 per cent target, the import of LNG will have to be 125.678 bmscm (161.791-36.113) which works out to about 77 per cent of the consumption.The above calculation assumes no increase in total energy consumption. But, it is increasing at a rapid pace. The country's power demand alone is projected to grow at a compound annual rate of 7 per cent during the next five years (according to the Central Electricity Authority). In that scenario, reliance on imports will be even higher.

How can India increase production?

India has 26 sedimentary basins (SBs) covering an area of 3.4 million sq km that could be searched for hydrocarbon resources. However, only six of the SBs are under commercial exploitation; these too are sub-optimally utilised. Hydrocarbon exploration is a highly capital-intensive and technology-intensive business involving a long gestation period. It is risky, especially when drilling in deep/ultra-deep and high-pressure/high-temperature (D/UD/HP/HT) fields in offshore areas such as the Krishna-Godavari (KG) basin. Multinational companies (MNCs) such as ExxonMobil, Chevron, Total etc. which have the technology and resources can be enthused to take long-term bets in the Indian hydrocarbon sector provided the Government offers them an opportunity to earn an attractive return on their investment on a 'sustained' basis. This, in turn, requires that their efforts in the discovery and development of NG fields don't face regulatory hurdles and that they can sell the gas 'freely' at a 'remunerative' price.On the regulatory front, Modi — Government has removed many hurdles. In recent years, its major decisions are: releasing 0.69 million sq km of hitherto 'No go' area (out of a total of 1.73 million sq km SB area lying offshore) for exploration and production (E&P) activity; granting lease rights over the entire economic life of the allotted fields instead of the extant system of short tenure with extensions; amendments to the Forest (Conservation) Act to enable prompt access to forest areas for exploration of hydrocarbon resources; allowing E&P firms to pick up a block of their choice and give the operator a composite license to search for hydrocarbon in whatever form vis NG, 'shale gas', CBM (coal bed methane) etc under the Hydrocarbon Exploration and Licensing.

Policy decisions ease the process


For long, E&P efforts were hamstrung by cumbersome procedures, multiple approvals and bureaucratic red tape. Approvals were needed at every stage. As many as 37 procedures were required to be followed by a firm awarded block under the New Exploration Licensing Policy or NELP (NELP was launched in 1999 and blocks awarded under it till 2016).Team Modi has substantially liberalised and de-bureaucratised approvals by providing for self-certification of documents and pre-approved clearance of blocks. Under the Oilfields (Regulations and Development) Amendment Bill, 2024 passed by the Parliament on March 12, 2025, the definition of mineral oils has been broadened/expanded to include crude oil, NG, petroleum, condensate, CBM, shale gas and oil, and other varieties (the earlier definition included only petroleum and NG). Besides, the Bill introduces the concept of 'petroleum lease' to separate oil and gas exploration projects from mining projects. This will prevent the former from getting hamstrung by delays due to land and environmental clearances germane to the latter. The latest amendments in the ORD Act,2024 also moot an alternative dispute resolution method within or outside India besides decriminalising violations. The MPNG has also proposed joint development of fields where these are found to be interconnected. This will help avoid disputes like the one seen between ONGC and Reliance Industries Limited (RIL) when the former accused latter of stealing gas from fields given in the KG basin area under NELP. It will also ensure better utilisation of assets and cost savings.

What about freedom of pricing?

Of the domestic gas, on around two-thirds of supplies (mostly from so-called 'legacy fields' given on nomination to ONGC and OIL and from fields given under NELP), the Centre has full control over 'to whom' the supplies will be made and at 'what price'.Although, from April 1, 2023, based on the recommendations of the Kirit Parikh committee, this price expressed on a per million British thermal units (Btu) basis is arrived at by taking 10 per cent of the monthly average of the Indian crude basket in the preceding month and notified every month, the price thus calculated is subject to a ceiling of US$ 6.50 per Btu.Even the pricing of the remaining one-third of domestic NG supplied from the D/UD/HP/HT fields isn't free from control.Technically though, the firms can go for competitive bidding to determine the price for such supplies (referred to as a 'premium' price), this too is subject to a ceiling linked to the prices of alternate fuels including fuel oil, naphtha, and LNG.The legacy fields also suffer from high taxes such as an oil industry development (OID) cess of @20 per cent, higher royalty payments and land taxes in Assam and Rajasthan. Andhra Pradesh Pollution Control Board (APPCB) also levies the so-called 'consent for operation fees'.Besides, NG is not covered under the Goods and Services Tax (GST) which means E&P companies don't get credit for taxes paid on inputs leading to higher cost of gas. The Government should de-regulate the price, allow full freedom of marketing and withdraw taxes and duties.

# A new era for Catholic church

With deep ties to both the United States and Peru, Pope Leo steps into spiritual leadership of 1.4 billion Catholics, inheriting a Church divided by doctrine, challenged by global crises, and yearning for unity, reform, and renewalThe world's attention has been on Rome for the past few days. The Catholics have made history with the election of Robert Francis Prevost, a 69-year-old American cardinal of Spanish descent.He has taken over as the 267th occupant of the throne of St Peter. This momentous event, the first time an American has ascended to the papacy in the 2000-year history of the Catholic Church, is a significant milestone.The Pope is the leader of the Roman Catholic Church. He guides about 1.4 billion Catholics worldwide and is the head of Vatican City. Due to his position, the Pope is regarded as one of the world's most powerful people. He has extensive diplomatic, cultural, and spiritual influence. He is considered the successor of St Peter, the first apostle. He is believed to have the highest teaching authority in faith and morals.Though born in Chicago, Pope Leo XIV spent over two decades working in Peru. He became a dual US and Peruvian citizen in 2015.What do the global Catholics want from a new Pope? Pope Leo will lead a divided Catholic Church of 1.4 billion members, almost the size of India or China. The Church may be losing strength in Europe but is growing rapidly in Latin America, Asia, and Africa. About 40 per cent of all Catholics worldwide are in Latin America, roughly a quarter in Europe, and 16 per cent to 18 per cent in Sub-Saharan Africa.While his predecessor, Pope Francis, accomplished many things during his 12-year papacy, he left an unfinished agenda and many challenges for the new Pope to address. These, such as divorce and remarriage, LGBTQ Catholics, the role of women, and climate change, are significant and will require careful consideration and action.The new Pope will exercise supreme power in faith, morals, church discipline, and Government. He is expected to continue the reforms started by his predecessor, focus on poverty and marginalised people, and build a "bridge" between different groups within the Church.Many watched with interest when Pope Leo appeared on the Vatican balcony. In his first speech, Pontiff spoke to the crowd in Spanish, mentioning "his beloved Diocese of Chiclayo in Peru." This shows that his identity as both an American and a Peruvian will influence his papacy. Many Peruvians remember him as a priest who stood with the country's poorest people. Within the Vatican, he was informally known as the "Latin American Yankee," a nickname that captures his dual identity and capacity to bridge a hemisphere. The crowd cheered when he said, "Peace be with you."What reforms will Pope Leo



XIV focus on during his papacy? How will he address the issue of sexual abuse in the Church? How will he balance traditional beliefs with modern concerns? These will become clear as time goes on.The new Pope has to take several key steps. The new Pontiff has given hints about his priorities as head of the Catholic Church — peace, climate change and technology. But abuse scandals and the role of women will remain important.Like his predecessor, Pope Leo wants to support the poor and marginaliszed. He would like to continue to open the Vatican and listen to voices outside the church hierarchy.Pope Leo XIV's vision is global and inclusive, following Pope Francis's path. He must find ways to balance the Church's rich traditions with important modern issues like climate change and technology. Pope Leo has taken charge of the Catholic Church during a challenging time.The Vatican faces serious financial issues, including a budget deficit of over £73 million and a pension fund deficit exceeding £2 billion. The late Pope Francis started important reforms at the Vatican Bank, known as the IOR, to fix long-standing financial problems, but this work is still unfinished. Pope Leo needs to continue these reforms and address the economic issues to maintain the Church's stability and integrity. A sensitive topic is same-sex couples.In 2023, Pope Francis said Roman Catholic priests can bless same-sex couples. Also, that year, he allowed transgender people to be baptised and to act as godparents. People around the world will closely watch how he addresses these issues.Pope Leo has recognised that artificial intelligence significantly challenges human dignity, justice, and labour.He has stated that the Church will address these issues. Vatican observers see this commitment as a positive sign of his leadership. It gives people confidence in his ability to guide the Church through modern problems.Additional challenges include balancing tradition with modernity, maintaining unity while implementing reforms, and navigating an increasingly volatile global environment. These are the hurdles that Pope Leo must overcome.Pope Leo XIV's leadership can change the Church, bringing hope for the future. His background, challenges, and goals suggest that he could lead to significant changes and progress for the Catholic Church.

# Banu Mushtaq Wins International Booker Prize For Kannada Short Story Collection 'Heart Lamp'




Writer, activist and lawyer Banu Mushtaq's short story collection 'Heart Lamp' on Tuesday night became the first Kannada title to win the coveted GBP 50,000 International Booker Prize in London.Mushtaq described her win as a victory for diversity as she collected the prize at a ceremony at Tate Modern along with her translator Deepa Bhasthi, who translated the title from Kannada to English.hortlisted among six worldwide titles, Mushtaq's work appealed to the judges for its "witty, vivid, colloquial, moving and excoriating" style of capturing portraits of family and community tensions."This book was born from the belief that no story is ever small, that in the tapestry of human experience every thread holds the weight of the whole," said Mushtaq."In a world that often tries to divide us, literature remains one of the lost sacred spaces where we can live inside each other's minds, if only for a few pages," she said.Translator Bhashti added: "What a beautiful win this is for my beautiful language."The annual prize celebrates the best works of long-form fiction or collections of short stories translated into English and published in the UK and/or Ireland between May 2024 and April 2025.The other five books on the shortlisted included: 'On the Calculation of Volume I' by Solvej Balle, translated from Danish by Barbara J. Haveland; 'Small Boat' by Vincent Delecroix, translated from French by Helen Stevenson; 'Under the Eye of the Big Bird' by Hiromi Kawakami, translated from Japanese by Asa Yoneda; 'Perfection' by Vincenzo Latronico, translated from Italian by Sophie Hughes; and 'A Leopard-Skin Hat' by Anne Serre, translated from French by Mark Hutchinson.Max Porter, International Booker Prize 2025 Chair of judges, said: "This list is our celebration of fiction in translation as a vehicle for pressing and surprising conversations about humanity. These mind-expanding books ask what might be in store for us, or how we might mourn, worship or survive. They offer knotty, sometimes pessimistic, sometimes radically hopeful answers to these questions."Taken together they build a miraculous lens through which to view human experience, both the truly disturbing and the achingly beautiful. They are each highly specific windows onto a world, but they are all gorgeously universal."Each shortlisted title is awarded a prize of GBP 5,000 - shared between author and translator and the winning prize money is split between Mushtaq and Bhashti, who receive GBP 25,000 each.In 2022, Geetanjali Shree and translator Daisy Rockwell won the coveted prize for the first-ever Hindi novel 'Tomb of Sand', with Perumal Murugan's Tamil novel 'Pyre', translated into English by Aniruddhan Vasudevan making it to the longlist in 2023.

# India Launches Operation Sindoor Today: All-Party Delegations Set To Expose Pakistan's Global Terror Links



India's Operation Sindoor global outreach initiative commences today.Foreign Secretary Vikram Misri has briefed members, MPs, and former parliamentarians from three of the seven all-party delegations.People take part in a Tiranga Yatra to celebrate the success of Operation Sindoor and to express solidarity with the Indian armed forces in Bhopal Thursday May 15 2025People take part in a ?Tiranga Yatra? to celebrate the success of ?Operation Sindoor? and to express solidarity with the Indian armed forces, in Bhopal, Thursday, May 15, 2025.These delegations will travel to various foreign capitals to convey India's resolute stance against terrorism sponsored by Pakistan.According to sources, Misri told them, "While India is committed to peace, it will not tolerate any terror attacks on its soil and will hit back as part of its 'new normal'."JD(U) leader Sanjay Jha, who is heading a delegation visiting Japan, Singapore, South Korea, Malaysia, and Indonesia, told reporters following the briefing that their message to international leaders would be that "India has decided enough is enough."He added that Pakistan had consistently behaved like "a thief asked to probe his own crime" each time India placed trust in its assurances to take action against terrorism.Shiv Sena MP Shrikant Shinde, leading the delegation to the UAE and several African nations, said they would present proof of Pakistan's involvement in terror attacks not only within India but also abroad, drawing attention to its role in crimes against humanity.Congress leader and former Union Minister Salman Khurshid, who is part of the delegation led by Jha, clarified that the decision to cease military actions had been reached mutually by India and Pakistan, without the involvement of any third-party mediation-countering earlier claims made by US President Donald Trump. Reflecting on the briefing, Khurshid said, "There was no interference by anyone (in understanding between India and Pakistan), there was no mediation. But when such things happen in the world, different people try to send a message. But whatever has happened, has happened only between the two nations. When the matter escalated, it was between our two nations. When it ended, it ended between the two nations. It was initiated by the Pakistan DGMO, they said that we should end this. We said that it should be done if they are ready."Sources also indicated that the delegations are likely to carry dossiers outlining Pakistan's role in supporting terrorism in India, backed by evidence intended to persuade host countries."The dossiers may be prepared in the official language of the respective country," one source noted, adding that the visiting MPs will receive a further round of briefings from officials ahead of their meetings with foreign lawmakers and government representatives.


# Tamil Nadu Sues Centre In Supreme Court For Blocking Rs 2,000-Crore Funds Over NEP



In yet another clash between the Tamil Nadu government and the Centre, the DMK government has approached the Supreme Court, accusing the Modi administration of stopping its annual share of crucial education funds to the tune of over ?2000-crore under the Samagra Shiksha Scheme.The TN government has claimed that its opposition to the National Education Policy has made the Centre to withhold a sum of over Rs 2291 crore."The Union Government by withholding the State's entitlement to receive funds under the Samagra Shiksha Scheme is in ignorance of the doctrine of cooperative federalism. The halt of education funds amounts to the usurpation of the constitutional power of the State to legislate under Entry 25, List III (education). The Union Government seeks to coerce the State to implement the NEP-2020 throughout the State in its entirety and to deviate from the education regime followed in the State," The suit, filed through Tamil Nadu State counsel Sabarish Subramanian read.By stopping the funds, The Centre is forcing the state government to implement the National Education Policy. The DMK is opposing the Centre's policy due to its three-language formula.Tamil Nadu has sought a court declaration deeming the Union's condition of linking Samagra Shiksha Scheme (SSS) funds to the implementation of the National Education Policy 2020 (NEP) and PM Shri Schools as "unconstitutional, illegal, unreasonable and arbitrary."The State claims that the Samagra Shiksha Scheme, and the NEP & PM Shri scheme are entirely different and they cannot be linked and the Centre is adopting "pressure tactic" by withholding funds to implement the NEP."The Plaintiff State is well within its rights to refuse the implementation of the NEP-2020 or the PM SHRI Schools Scheme, as these are policies devoid of any statutory authority. The NEP-2020 is a policy and vision statement of the Defendant that lacks any executive or legislative force binding the Plaintiff State to its implementation. Furthermore, the NEP- 2020 does not mandate implementation as a condition for receiving financial assistance under the Samagra Shiksha Scheme."Further, the Stalin government has stated that only the Tamil Nadu, Kerala and West Bengal governments have not received funds from the Centre. This delay has disrupted critical functions in government schools and hostels, including salaries, teacher training, student entitlements like textbooks and uniforms, and infrastructure grants.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM








# ప్లేఆఫ్స్‌కు ముందు నియమం మార్పు.. కేకేఆర్ ఆగ్రహం!



ఐపీఎల్ 2025 ఇప్పుడు చివరి దశకు చేరుకుంది. మూడు జట్లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించగా.. ఒక స్థానం ఇంకా ఖాళీగా ఉంది. దీని కోసం ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య పోటీ జరుగుతోంది. ప్లేఆఫ్స్‌కు ముందు బీసీసీఐ ఒక నియమాన్ని మార్చింది. ఇది కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు నచ్చలేదు.

**ఈ నిబంధనను మార్చిన బీసీసీఐ**

నిజానికి మే 20న ప్లేఆఫ్స్ వేదికను ప్రకటించడంతో పాటు బీసీసీఐ ఒక నియమాన్ని కూడా మార్చింది. వర్షం తర్వాత మ్యాచ్‌లను పూర్తి చేయడానికి బీసీసీఐ ఇప్పుడు 60 నిమిషాల సమయాన్ని పొడిగించింది. గతంలో ఈ సమయం ఒక గంట ఉండేది. అంటే వర్షం పడితే మ్యాచ్ పూర్తి చేయడానికి 120 నిమిషాలు అదనపు సమయం ఇవ్వబడుతుంది. ఎందుకంటే వర్షం కారణంగా ఐపీఎల్‌లో చాలా మ్యాచ్‌లు రద్దయ్యాయి.భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తతల కారణంగా వాయిదా పడిన ఐపీఎల్ 2025 మే 17న తిరిగి ప్రారంభమైంది. ఆ రోజున చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ, కేకేఆర్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. వర్షం కారణంగా రద్దు చేయబడింది. ఆర్సీబీ ఒక పాయింట్‌తో ప్లేఆఫ్‌కు అర్హత సాధించగా.. కేకేఆర్ ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది. అయితే కోల్‌కతా నైట్ రైడర్స్ బీసీసీఐ నిర్ణయంతో సంతోషంగా లేదు. దీనిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఫ్రాంచైజీ ఐపీఎల్ సీఈవోకు లేఖ రాసింది.

**కేకేఆర్ సీఈవో లేఖ**

"ఈ సీజన్ మధ్యలో నిబంధనలలో మార్పులు తప్పనిసరి అయినప్పటికీ, ఈ మార్పులను అమలు చేసే విధానంలో ఎక్కువ అస్థిరత్వం ఉంటుందని ఆశించవచ్చు."అని కోల్‌కతా నైట్ రైడర్స్ సీఈవో వెంకీ మైసూర్ ఐపీఎల్ సీఓఓ హేమాంగ్ అమీన్‌కు పంపిన ఈ-మెయిల్‌లో తెలిపారు. మే 17న బెంగళూరులో జరగాల్సిన కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. ఆ సమయంలో వర్షం తర్వాత ఒక గంట మాత్రమే సమయం ఉంది. ఆ వర్షం కారణంగా కేకేఆర్ ప్లేఆఫ్ అవకాశాలు కూడా ముగిశాయి. ఈ క్రమంలో ఇటువంటి నిర్ణయాలు, వాటిని అమలు చేయడంలో అస్థిరత ఈ స్థాయి టోర్నమెంట్‌కు తగినవి కావని ఈ-మెయిల్‌లో వెల్లడించారు.

# చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో రాజస్థాన్ రాయల్స్ ప్రయాణం ఇప్పుడు ముగిసింది. రాజస్థాన్ రాయల్స్ జట్టు మంగళవారం రాత్రి చెన్నై సూపర్ కింగ్స్‌తో తన చివరి లీగ్ మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు 6 వికెట్ల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ మరోసారి బ్యాట్‌తో విధ్వంసం సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో అద్భుతమైన అర్థ సెంచరీ సాధించడం ద్వారా వైభవ్ సూర్యవంశీ ఒక ప్రత్యేక రికార్డును సాధించాడు. దీంతో వైభవ్ ఆస్ట్రేలియాకు చెందిన జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్‌ను అధిగమించాడు.చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన హాఫ్ సెంచరీ సాధించాడు. వైభవ్ 33 బంతుల్లో 57 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. తన ఇన్నింగ్స్‌లో వైభవ్ 4 ఫోర్లు, 4 సిక్సర్లు కొట్టాడు. వైభవ్ 172.73 స్ట్రైక్‌రేట్‌తో ఈ అర్ధ సెంచరీని సాధించాడు. దీంతో వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్‌లో మొదటి 100 బంతుల్లో అత్యధిక స్ట్రైక్‌రేట్ ఉన్న బ్యాటర్‌గా నిలిచాడు. 100 బంతుల తర్వాత వైభవ్ స్ట్రైక్ రేట్ 212.38గా ఉంది. అంతకు ముందు ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెందిన ఆస్ట్రేలియా యువ బ్యాటర్ జేక్ ఫ్రేజర్ ఈ జాబితాలో నంబర్ వన్ స్థానంలో ఉన్నాడు. ఐపీఎల్‌లో మొదటి 100 బంతుల తర్వాత జేక్ ఫ్రేజర్ స్ట్రైక్ రేట్ 199.48. జేక్ ఫ్రేజర్ ఐపీఎల్ 2024లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున అరంగేట్రం చేశాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సీఎస్కే 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. సీఎస్కే తరఫున బ్యాటింగ్ చేసిన ఆయుష్ మాత్రే అత్యధికంగా 43 పరుగులు చేశాడు. ఇది కాకుండా డెవాల్డ్ బ్రెవిస్ 42 పరుగులు, శివం దూబే 39 పరుగులు చేశారు. రాజస్థాన్ రాయల్స్ తరఫున బౌలర్లలో ఆకాష్ మధ్వల్, యుధ్వీర్ సింగ్ 3 వికెట్లు పడగొట్టారు.దీని తర్వాత రాజస్థాన్ రాయల్స్ 17.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. రాజస్థాన్ తరఫున బ్యాటింగ్ చేస్తున్నప్పుడు వైభవ్ సూర్యవంశీ 57 పరుగులు చేసి అత్యధిక ఇన్నింగ్స్ ఆడాడు. రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్ 41, యశస్వి జైస్వాల్ 36, ధ్రువ్ జురేల్ అజేయంగా 31 పరుగులు చేశారు. సీఎస్కే బౌలర్లలో రవిచంద్రన్ అశ్విన్ 2 వికెట్లు, నూర్ అహ్మద్, అన్షుల్ కాంబోజ్ తలో వికెట్ పడగొట్టారు.

# బచ్చన్ బ్యూటీ కవ్వింపులకు ఫిదా



పూణేకి చెందిన ముద్దుగుమ్మ భాగ్యశ్రీ బోర్సే టాలీవుడ్‌లో సెటిల్ కావడానికి ప్రయత్నాలు చేస్తోంది. నటిగా, మోడల్‌గా కెరీర్‌లో ముందుకు సాగుతున్న ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకులకు రవితేజ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన మిస్టర్ బచ్చన్ సినిమాతో పరిచయం అయింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద అతి పెద్ద డిజాస్టర్‌గా నిలిచింది. పైగా సినిమాలో భాగ్యశ్రీ బోర్సే పాత్రను ప్రాముఖ్యత లేకుండా దర్శకుడు డిజైన్ చేశాడు. అయినా కూడా తన అందంతో భాగ్యం అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ అందంతో టాలీవుడ్‌లో మరో అవకాశం దక్కించుకుంది. ఏకంగా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండతో కలిసి నటించిన భాగ్యశ్రీ త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కాంబోలో రూపొందిన కింగ్‌డమ్ సినిమా విడుదలకు సిద్ధం అయింది. ఆ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది. ఆ సినిమాతో పాటు మరో తెలుగు సినిమాలోనూ భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపిక అయిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆ విషయమై క్లారిటీ రాలేదు. ఇంకా చర్చల దశలోనే ఆ సినిమా ఉందని తెలుస్తోంది. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు గాను ఈ అమ్మడు తెగ ప్రయత్నాలు చేస్తోంది. కింగ్‌డమ్ సినిమా హిట్ అయి, అందులో ఈమె పాత్రకు గుర్తింపు లభిస్తే తప్పకుండా టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్‌గా ఈ అమ్మడు మారడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇక ఈ అమ్మడు ఇన్‌స్టాగ్రామ్‌లో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది.తాజాగా మరోసారి ఇన్‌స్టాలో భాగ్యశ్రీ బోర్సే తన కవ్వించే చూపులతో అందమైన ఫోటోలను షేర్ చేసి నెటిజన్స్‌ను ఫిదా చేసింది. బ్లూ డిజైనర్ ఔట్ ఫిట్‌లో భాగ్యశ్రీ మోడల్‌గా కెమెరాకు ఫోజ్‌లు ఇచ్చిన విధానం, కెమెరా వైపు కవ్వించే విధంగా చూడటంతో ఫోటోలకు తెగ వైరల్ అవుతున్నాయి. ఇంత అందంగా ఉన్న భాగ్యశ్రీ కి ఒక్క సాలిడ్ హిట్ పడితే ఆమెను పట్టుకోవడం ఎవరి వల్ల కాదని, ఆమెను ఇండస్ట్రీలో టాప్ స్టార్‌గా చూడబోతున్నామని నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మంచి భవిష్యత్తు ఉన్న భాగ్యశ్రీ కాస్త జాగ్రత్తగా సినిమాలను ఎంపిక చేసుకుంటే కచ్చితంగా టాలీవుడ్‌తో పాటు ఇతర సినిమా ఇండస్ట్రీలోనూ పెద్ద సినిమాల్లో చేసే అవకాశాలు దక్కించుకోవచ్చు అంటున్నారు.హిందీ చిత్రం యారియాన్ తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడికి మొదటి సినిమా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చి పెట్టలేదు. అయితే మోడల్‌గా పలు ప్రాజెక్ట్‌లు చేయడం ద్వారా సినిమా ఇండస్ట్రీ ప్రముఖుల దృష్టిని ఆకర్షించింది. దాంతో మిస్టర్ బచ్చన్ సినిమాతో పాటు మరికొన్ని సినిమాల్లోనూ ఈమెకు నటించే అవకాశాలు దక్కాయి. నైజీరియాలోని లాగోస్ లో భాగ్యశ్రీ బోర్సే చదువుకుంది. ఇండియాలో బిజినెస్‌మేనేజ్మెంట్ చేసింది. మోడలింగ్ పై ఆసక్తితో ఒక ఏజెన్సీలో జాయిన్ అయ్యి పలు కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించింది. ఈమె ముఖ్యంగా క్యాడ్‌బరీ డైరీ మిల్క్ సిల్క్ యాడ్ ద్వారా గుర్తింపు దక్కించుకుంది.

# శృతి హాసన్ ఇక కష్టమేనా..?



కమల్ గారాల పట్టి శృతి హాసన్ మ్యూజిక్ మీద ఇంట్రెస్ట్ ఉన్నా కూడా హీరోయిన్ గానే కొనసాగింది. ఐతే కెరీర్ మొదలు పెట్టిన మొదట్లో అమ్మడికి వరుస ఫ్లాపులు వచ్చాయి. తమిళ్, తెలుగు భాషల్లో మొదట సినిమాలు అన్నీ నిరాశపరిచాయి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో చేసిన గబ్బర్ సింగ్ సినిమా శృతి హాసన్ కి మొదటి కమర్షియల్ హిట్ ఇచ్చింది. అందుకే ఆ సినిమా ఆమె కెరీర్ లో ప్రత్యేకమైన సినిమాగా చెబుతుంది.తెలుగులో హిట్ కొట్టగానే వరుస స్టార్ ఛాన్స్ లు వచ్చాయి. ఈ క్రేజ్ తో కోలీవుడ్ లో కూడా సూపర్ సినిమాలు చేసింది. అక్కడ ఇక్కడ తీరిక లేకుండా సినిమాలు చేస్తూ వచ్చిన శృతి హాసన్ సినిమాలంటే బోర్ కొట్టినట్టు ఫీలైంది కాబోలు కొన్నాళ్లు బ్రేక్ తీసుకుంది. తెలుగులో సినిమాలకు సైన్ చేసి ఆమె చివరి నిమిషంలో చేయలేనని చెప్పడం లాంటివి చేస్తూ వచ్చింది. దాని వల్ల మన మేకర్స్ శృతి హాసన్ ని పక్కన పెట్టారు.ఐతే మళ్లీ తమిళ్ లో వరుస సినిమాలు చేస్తున్న శృతి హాసన్ కి మళ్లీ తెలుగులో ఛాన్స్ లు ఇచ్చారు. ఐతే సినిమాలు తనకు సెకండ్ ఆప్షన్ అన్నట్టుగా శృతి హాసన్ ప్రవర్తన ఉండేది. తెలుగులో చివరగా హాయ్ నాన్న లో స్పెషల్ సాంగ్ చేసిన శృతి హాసన్ ఆ తర్వాత ప్రభాస్ తో సలార్ 1లో కూడా నటించింది. ప్రస్తుతం సూపర్ స్టార్ రజినికాంత్ నటిస్తున్న కూలీ, తమిళ్ లో వస్తున్న ట్రైన్ సినిమాల్లో నటిస్తుంది.తెలుగు నుంచి పలు ఆఫర్లు వస్తున్నా కూడా ఆసక్తి చూపించట్లేదట శృతి హాసన్. ఐతే సలార్ 1 లో ఉంది కాబట్టి సలార్ 2 లో కచ్చితంగా చేయాల్సి ఉంటుంది. సో శృతి హాసన్ కెరీర్ ని కొనసాగించాలనే ఇంట్రెస్ట్ లేకపోవడం వల్లే ఇలా వచ్చిన అవకాశాలను కూడా కాదంటుందని తెలుస్తుంది. అడివి శేష్ తో డెకాయిట్ సినిమాకు ముందు సైన్ చేసిన శృతి హాసన్ ఆ తర్వాత ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఇలా ఒకసారి కాదు చాలా సినిమాలకు హ్యాండ్ ఇచ్చిన శృతి హాసన్ ని ఇక టాలీవుడ్ లైట్ తీసుకోబోతుందని చెప్పుకుంటున్నారు. తెలుగులో ఛాన్స్ లు లేకపోయినా శృతి హాసన్ సొంత భాషలో సినిమాలు చేస్తుందా అక్కడ కూడా సినిమాలు ఆపేస్తుందా అన్నది చూడాలి.

# ఇండస్ట్రీలో రష్మికకు పోటీనే లేదా?



నేషనల్ క్రష్ రష్మికకు పోటీగా మరో నాయిక లేదా? ఇండస్ట్రీలో ఆమె చెప్పిందే వేదంగా పని చేస్తుందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తుంది.యానిమల్, పుష్ప-2,ఛావా విజయాలతో రష్మిక పాన్ ఇండియా లో తారా స్థాయికి చేరింది. అమ్మడు నటించిన 'సికిందర్' తప్ప అన్ని చిత్రాలు భారీ విజయాలు అందుకు న్నవే. సికిందర్ రూపంలో భారీ వైఫల్యం ఎదురైనా? ఆ ప్రభావం ఎక్కడా రష్మికపై కనిపించలేదు.దీంతో అమ్మడికి ఎదురే లేకుండా సాగిపోతుంది. ప్రస్తుతం ఫోకస్ అంతా బాలీవుడ్ పైనే పెట్టింది. అలాగని టాలీవుడ్ ఛాన్సులు మిస్ చేసుకోలేదు. మంచి అవకాశాలు వస్తే నో చెప్పకుండా కమిట్ అవుతుంది. వచ్చే అవకాశాలు కూడా అలాంటివే. పారితోషికం కూడా భారీగా పెంచేసింది. ఒక్కో సినిమాకు భారీగా డిమాండ్ చేస్తుంది. రూపాయి తగ్గడానికి వీల్లేదంటూ కండీషన్లు పెడుతుందట. టెర్మ్స్ అండ్ కండీషన్స్ తూచ తప్ప కుండా పాటిస్తుందిట.ఒకప్పుడులా ఇప్పుడు సెట్స్లో అదనంగా సమయం కేటాయించలేదట. టైమ్ కి రావడం వెళ్లిపోవడం అన్నట్లే ఉంటుందిట. అలాగని దర్శక, నిర్మాతలను ఇబ్బంది పెట్టలేదుట. వాళ్ల మాటలకు విలువ నిస్తూనే పని చేస్తుందట. టైమ్ రష్మికది కాబట్టి ఇప్పుడేం చేసినా చెల్లుతుంది. ఇక ఇండస్ట్రీలో రష్మికకు రీప్లేస్ మెంట్ నాయిక లేదని కూడా గట్టిగా వినిపిస్తుంది. రష్మిక నటించాల్సి వస్తే తాను చేయాల్సిందే తప్ప మరో నటితో రీప్లేస్ మెంట్ చేద్దామంటే డైరెక్టర్లు కూడా రాజీకి రావడం లేదుట.రష్మిక ఎనర్జీని మరే నటి మ్యాచ్ చేయలేకపోవడంతోనే ఈ రకమైన ఇబ్బంది ఎదుర వుతుందని కొంత మంది దర్శక, రచయితలు అభిప్రాయపడుతున్నారు. రష్మికని పక్కనబెట్టి కొత్త భామలతో రిస్క్ తీసుకుందామంటే? అందుకు నిర్మాతలు తొందరగా ఒప్పుకోవడం లేదుట. ఆమె బ్రాండ్ తో బిజినెస్ ముడిపడి ఉండటంతో? రూపాయి ఎక్కువైనా రష్మికనే ఒప్పి దామంటున్నారట.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM